http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 16 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



*గత ఏడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు మొదటి సారి కులగణన సర్వే నిర్వహించింది ప్రభుత్వం. బీసీ జనాభా లెక్కల కోసం ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేసింది. అందుకు సంబంధించిన వివరాలను కూడా సర్కార్ బయటపెట్టింది.*

# మరోసారి కులగణన సర్వే

- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో సారి కులగణన సర్వే
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన తెలంగాణ సర్కార్
- మొదటి విడతలో కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం
- మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం
- టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఎన్యూమరేటర్లను పిలిపించుకునే ఛాన్స్

## బీసీ కుల గణన తప్పులతడకగా సాగింది



- ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి
- రేవంత్ రెడ్డిపై ఆర్.కృష్ణయ్య ఆగ్రహం
- మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య
- రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారన్న ఎంపీ
- మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. - మిగతా3లో



## ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదు
- వట్టి మాటలతో ప్రయోజనం ఉండదు
- "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి
- డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు
- బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## రెండు బహిరంగసభలకు రాహుల్

- రాహుల్ తో రేవంత్ భేటీ
- కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది
- అలాగే డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు
- ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు
- సూర్యాపేటలో బీసీ కులగణన, మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ భారీ సభలు



హైదరాబాద్/న్యూఢిల్లీ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టెన్ జన్‌పథ్ నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్ తో భేటీ కోసం చాలా రోజులుగా చూస్తున్న రేవంత్ రెడ్డికి.. సమయం కేటాయించడంతో ఢిల్లీ వెళ్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను.. కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది. అలాగే డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు. ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు చేయాలనుకుంటున్నామని.. వాటికి హాజరు కావాలని రేవంత్ కోరినట్లుగా తెలుస్తోంది. రాహుల్ అందుబాటును బట్టి సభల తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. - మిగతా3లో





## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా

- జైశంకర్ సమాధానం ఏమిటంటే
- భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది
- ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నాం
- గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయి
- "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం
- ఓటింగ్ చక్కగా జరుగుతోంది
- ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం

## మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా:
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
- మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం
- ఈ విషయం తెలిసి రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్నారు.
- బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తా



హైదరాబాద్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని - మిగతా3లో

## ముగింపు దశకు మహా కుంభమేళా



- యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

# రెండు రోజుల తర్వాత ఢిల్లీ సీఎం నిర్ణయం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బిజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.

సిఎం ఎంపిక విషయంలో బిజేపీ అధిష్ఠానం అనూహ్య నిర్ణయాలు ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్ విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లిని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం




వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తోంది.

**సిఎం రేసులో ఉన్నది వీరే..**

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు పవన్ శర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, అశిష్ సూద్, మహిళా నేతలు శిఖా రాయ్, రేఖా గుప్తా పేర్లు కూడా ప్రస్తావనలో ఉన్నాయి. ఇక, కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్నైల్ సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ (సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేర్లను కూడా బిజేపీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీది అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ బీజేపీ ప్రచారం చేస్తూ కేజ్రీవాల్ బృందాన్ని గద్దె దించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో కుల సమీకరణతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను కూడా పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే సోమవారం లేదా మంగళవారం బీజేపీ సమావేశం జరగనుంది. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి ఎంపికపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం.

# ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదని, వట్టి మాటలతో ప్రయోజనం ఉండదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. డ్రోన్లు, ఏఐ వంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలని సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియోను ఆయన పోస్ట్ చేశారు.


"డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి. డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు.. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దీనిని గ్రహించడంలో ప్రధానమంత్రి మోదీ విఫలమయ్యారు. ఏఐపై ఆయన ప్రసంగాలకే పరిమితమవుతుంటే మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు" అని రాహుల్ అన్నారు.




దేశంలో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నామని రాహుల్ అన్నారు. ఈ దిశగా ఒక స్పష్టమైన వ్యూహం అవసరమని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమని సూచించారు. రాహుల్ గాంధీ ఇటీవల లోక్‌సభ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కూడా ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయిందని అన్నారు. అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్.. ఇవాళ 12.6 శాతంగా ఉందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని చెప్పారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ఆయన ప్రయత్నించడం లేదని కూడా చెప్పనని, ఆయన ప్రయత్నించినా విఫలమయ్యారని చెప్పగలనని అన్నారు. "మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానం. ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటాయన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదు. ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుంది. ఇవాళ మనం డాటాను చూస్తే, ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదే" అని రాహుల్ అన్నారు.

# 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు..
# మహా కుంభమేళాను పొడిగించండి'

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యాల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళాతక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తోక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత



సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

## భారత్‌కు మరో వలసదారుల విమానం..
## ఏయే రాష్ట్రాల వారు ఉన్నారంటే..

అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచి ఆయన చాలా విషయాల్లో అగ్రెసివ్‌గా ముందుకెళుతున్నారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. సంకెళ్లు వేసి మరీ వాళ్లను స్వదేశానికి పంపిస్తున్నారాయన. వలసల విషయంలో మిత్రదేశం భారత్‌తోనూ ఆయన ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 104 మందిని రీసెంట్‌గా సైనిక విమానంలో ఇండియాకు పంపారు. రెండో విడతగా ఇవాళ మరో 119 మంది ఇక్కడికి రానున్నారు. అమెరికా నుంచి వస్తున్న సీ-17 మిలటరీ ఫ్లైట్ శనివారం రాత్రి 10.05 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవనుంది. ఇందులో అత్యధికులు పంజాబ్‌కు చెందినవారే కావడం గమనార్హం. 67 మంది పంజాబీలతో పాటు హరియాణాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, ఉత్తర్ ప్రదేశ్ నుంచి ముగ్గురు ఉన్నారు. అలాగే మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందినవారు ఇద్దరు చొప్పున హిమాచల్ ప్రదేశ్, గోవా, జమ్మూ కశ్మీర్‌కు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున డిపోర్టేషన్ ఫ్లైట్‌లో ఉన్నారు. మొదట రెండు విమానాల్లో వలసదారులు రానున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు ఒకటి మాత్రమే వస్తోంది. రెండో దాని గురించి ప్రస్తుతానికి ఏ స్పష్టత లేదు. అక్రమ వలసలపై తగ్గేదే లేదని అంటోంది అమెరికా. ప్రతివారం అక్రమ వలసదారులను వాళ్ల స్వదేశాలకు పంపే ప్రక్రియ కంటిన్యూ అవుతుందని యూఎస్ అధికారులు అంటున్నారు. వీరంతా డంకీ రూట్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా అగ్రరాజ్యంలోకి అక్రమంగా ప్రవేశించారని సమాచారం. కాగా, అక్రమ వలసదారుల విమానాలు అమృత్‌సర్‌లోనే ల్యాండ్ అవడంపై వివాదం చెలరేగుతోంది. పంజాబ్ ప్రతిష్ట దిగజార్చేందుకే కేంద్ర సర్కారు ఇలా చేస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. అహ్మదాబాద్‌లో ఎందుకు ల్యాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణల్ని బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూఎస్ వెనక్కి పంపుతున్న వారంతా భారతీయులేనని.. అమృత్‌సర్‌లో ల్యాండ్ అవడం పెద్ద విషయం కాదని అంటున్నారు. దీన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అక్రమ మార్గాల్లో వెళ్లడానికి ప్రజలు

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా




**మ్యూనిచ్:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు వేసినట్టు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయని చెప్పారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకూ కొనసాగనున్న 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ పాల్గొన్నారు. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిస్స స్లాట్కిన్, వార్సా మేయర్ రఫాల్ ట్రాస్కోవ్స్కి సైతం ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు. వెస్టర్న్ డెమోక్రసీపై జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడింట రెండు వంతుల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 70 కోట్లకు పైగా ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఒకే రోజులో ఓట్లు లెక్కించామని వివరించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవన్నారు. దశాబ్దం క్రితం కంటే 20 శాతం అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని చెప్పారు. "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం. ఓటింగ్ చక్కగా జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం. మా వరకూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది" అని అన్నారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని యూఎస్ సెనెటర్ అభిప్రాన్ని జైశంకర్ తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య భారత్‌లో 800 మిలియన్ల మందికి పోషకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్న విషయాన్ని తాను అంగీకరిస్తానని అన్నారు. అన్ని ప్రాంతాలనూ ఒకే గాటన కట్టరాదని సూచించారు.

## ఇండియా కూటమి కొనసాగాలి
## రాహుల్ గాంధీయే దానికి లీడర్ కావాలి
## సీ-ఓటర్ సర్వేలో వెల్లడి



ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు - ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్- పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు.

దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు -ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా %--%మూడ్ ఆఫ్ ది నేషన్- సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25, 123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు. ఇండియా కూటమికి నాయకురాలిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉండాలని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్ట్ బాస్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. అలాగే సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనా వేశారు.

## రాష్ట్రపతి పాలన తొలిగా
## ఏ రాష్ట్రంలో ఎందుకు విధించారు?

**ఇంఫాల్:** మణిపూర్‌లో గురువారం(ఫిబ్రవరి 15) నుంచి రాష్ట్రపతి పాలన విధించారు. దీనికిముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొంది. మణిపూర్‌లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొత్త నేత విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోనందున రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. దేశంలో ఎటువంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధిస్తారనే విషయానికొస్తే.. రాజ్యాంగాన్ని అమలు చేసే యంత్రాంగం విఫలమైనప్పుడు ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్రపతి పాలన విధించవచ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 చెబుతోంది. అలాగే ఆర్టికల్ 356 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వాన్నయినా తొలగించి, ఆ రాష్ట్రాన్ని తన ఆధీనంలోకి తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రపతి పాలన విధించడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం పరిపాలించలేని స్థితిలో ఉన్నప్పుడు లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచనలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనప్పుడు కేంద్రం ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేందుకు అవకాశం ఉంది. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత నుంచి కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356ను ఉపయోగిస్తూ వస్తోంది. దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1951 జూన్ 20న పంజాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా ఆర్టికల్ 356ను ఉపయోగించారు. ఆయన పంజాబ్ కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర

**ఖమ్మం జిల్లా:** కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. బీసి రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని.. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్న కవిత.. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. మూడు బిల్లులు పెట్టకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్టే. మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారు. ఖమ్మంకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. నిజామాబాద్‌లో మంత్రే లేడు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టాం. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని కవిత వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బంకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని.. బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి



కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.

**ఆ మూడు బిల్లులు పెట్టాల్సిందే..**

రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. "మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారు" అంటూ కవిత వెల్లడించారు.

**మళ్లీ వేడి చేస్తే విషపూరితం అయ్యే ఆహారాలు తగ్గేదేలే..**

కాగా.. ఈరోజు ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు.

# మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా..?

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు, అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు,పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే:

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు, ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.

మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజ&ఙుతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ



ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు?

అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది, ఆ విషయానికొస్తే రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ ఫథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే, మోదీ బీసీయా కాదా, రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా?

నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భ్రుతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్వంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే.

బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లుకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కొటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా.

కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు.

రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ,

ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకుముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు ఆయనతో నిన్న మాట్లాడిన ఇకపైనా మాట్లాడతా ఎందుకంటే మా పార్టీ నాయకుడని అన్నారు.

# తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు.. రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి విసుర్లు

**నల్గొండ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన



తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## బీసీ కుల గణన తప్పులతడకగా సాగింది

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు. మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రెండు బహిరంగసభలకు రాహుల్

-మొదటిపేజీ తరువాయి

కులగణన సభను గద్వాలలో.. ఎస్సీ వర్గీకరణ సభకు సూర్యాపేటలో నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పలు సందర్భాలలో బహిరంగసభలు ఏర్పాటు చేసి.. రాహుల్ లేదా ప్రియాంకలను అహ్వానించాలనుకున్నప్పటికీ సాధ్యం కాలేదు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సోనియా గాంధీని ఆహ్వానించాలనుకున్నారు. అయితే అనారోగ్య కారణాలతో సోనియా హాజరు కాలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణను ప్రభుత్వం పూర్తి చేసినందున ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభకు రాహుల్ ఖచ్చితంగా వస్తారని నమ్ముతున్నారు. రాహుల్ కూడా తాను వస్తానని అభయం ఇచ్చినట్లుగా చెబుతున్నారు. మరో వైపు రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం కాలేదు. చాలా సార్లు రేవంత్ రెడ్డి ..ఢిల్లీకి వెళ్లినప్పటికీ రాహుల్ గాంధీని కలవలేదు. అదానీతో రేవంత్ రెడ్డి మరీ సన్నిహితంగా ఉంటున్నారన్న కారణంగా రాహుల్ అసంతృప్తికి గురయ్యారన్న ప్రచారం ఏఐసీసీ వర్గాల్లో ఉంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం అలాంటిదేమీ లేదని తానే రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ అడగలేదని చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ఇద్దరి భేటీతో ... రెండు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తేలిపోయిందన్న సంకేతాలు రాజకీయ వర్గాలకు పంపినట్లు అవుతుంది. రాహుల్ గాంధీ ఇటీవల వరంగల్ పర్యటనకు రావాలనుకున్నారు. అయితే ఆయన పర్యటన ఎంత వేగంగా ఖరారు అయిందో అంతే వేగంగా రద్దు అయింది. రేవంత్ రెడ్డి పలు పార్టీ పరమైన అంశాలను కూడా రాహుల్ గాంధీతో చర్చించినట్లుగా తెలుస్తోంది. పార్టీ కార్యవర్గం ఏర్పాటు, మంత్రివర్గ విస్తరణ అంశాలపై చర్చించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా దీపాదాస్ మున్షీని తప్పించి.. మీనాక్షి నటరాజన్ ను నియమించిన రోజునే.. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వడం కీలకంగా మారింది. అలాగే.. ప్రస్తుతం ఖాళీ కానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోటా అభ్యర్థుల ఎంపికై కూడా రాహుల్ గాంధీతో సీఎం చర్చిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్వరలో సూర్యాపేట, గద్వాల్ జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి అయిన సందర్భంగా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వీలును బట్టి సభ ఏ తేదీన నిర్వహించాలో త్వరలోనే నిర్ణయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కూడా సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ కుల వర్గకరణ అమలు పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాబోయే రెండు నెలల్లో జోగులాంబ గద్వాల జిల్లా లేదా మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే ను ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రెండు బహిరంగ సభల ద్వారా పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటాలనే నేపథ్యంలో తమ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది

## మరోసారి కులగణన సర్వే

**హైదరాబాద్ :** తెలంగాణలో మరోసారి కులగణన సర్వే మొదలుకానుంది. ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో సారి కులగణన సర్వే ప్రారంభంకానున్న నేపథ్యంలో తెలంగాణ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి విడతలో కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సర్వే కొనసాగనుంది. మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఎన్యూమరేటర్లను పిలిపించుకునే ఛాన్స్ కూడా ఇచ్చింది.ఈ రోజు సాయంత్రం 4 గంటలకు జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. సర్వేపై కీలక సూచనలు చేసి టోల్ ఫ్రీ నంబర్‌ను సీఎస్ ప్రకటించనున్నారు. ఆన్ లైన్‌లో ఫామ్స్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు ఇచ్చే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా మండల పరిషత్ కార్యాలయం వెళ్లి వివరాలు సమరించేందుకు అవకాశం ఉంది. కాగా.. గత ఏడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు మొదటి సారి కులగణన సర్వే నిర్వహించింది ప్రభుత్వం. బీసీ జనాభా లెక్కల కోసం ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేసింది. అందుకు సంబందించిన వివరాలను కూడా సర్కార్ బయటపెట్టింది. ఈ సర్వేలో 3 కోట్ల 54 లక్షల పై చిలుకు మంది తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం వివరించారు. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతంగా నమోదు అయ్యింది. మరొక 3.1శాతం జనాభా కుటుంబ సర్వేలో పాల్గొనలేదని స్పష్టం చేసింది. అందులో ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు కూడా సర్వేలో వివరాలు నమోదు చేసుకోలేదని వెల్లడించింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు ఈ సర్వేలు వివరాలు నమోదు చేసుకోలేదు. 3.1 శాతం ప్రజలు వివిధ కారణాలతో ఈ సర్వేలో పాల్గొనలేదు. దీనిపై సమగ్రంగా వివరాలు వచ్చి తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ముందు వెళ్లాలనే డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కులగణన సర్వే చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా రేపటి నుంచి సర్వే ప్రారంభంకానుంది. దాదాపు 12 రోజుల పాటు సర్వేను జరగనుంది. కులగణన సర్వేలో పాల్గొనని వారు మరోసారి వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఇచ్చింది సర్కార్.

## తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ దశాబ్ద వేడుకలు

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ దశాబ్ద వేడుకలు డిసెంబర్‌లో జరగనున్నాయి. ఈ వేడుకలో టీటీఏ తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలను ప్రదర్శిస్తుందని టీటీఏ అధ్యక్షుడు మలిపెద్ది నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పటి ఐక్య ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తరువాత, తెలంగాణ సాంస్కృతిక వైభవం, సంప్రదాయాలు, కళలను సంరక్షించడం, ప్రోత్సహించడం వంటివి జరిగాయన్నారు. అదే దార్శనికతో యూఎస్ఏలో డాక్టర్ పైలా మల్లారెడ్డి నాయకత్వంలో టీటీఏ స్థాపించినట్లు పేర్కొన్నారు. గత పదేళ్లుగా టీటీఏ వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికే నిరాటంకంగా పనిచేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఈ అసోసియేషన్ దశాబ్దం పూర్తి చేసుకుంటున్నందున ఈ వేడుకలకు ప్లాన్ చేసినట్లు తెలిపారు. అలాగే ఈ వేడుకల్లో భాగంగా డిసెంబర్ రెండోవారం టీటీఏ సేవా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తెలంగాణ అంతటా పెద్ద ఎత్తున సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటివి జరుగుతాయని అన్నారు. ఈ సంఘం ప్రవాస తెలంగాణవాసులు లు తమ మాతృభూమికి వివిధ మార్గాలలో తోడ్పడాలని ప్రోత్సహించడమే గాక ఎంతో కొంత తిరగి ఇవ్వాలనే సందేశాన్ని అందిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ వేడుకుల సందర్భంగా హైదరాబాద్‌లో తెలంగాణ సాంస్కృతిక మేథో వారసత్వాన్ని సుసంపన్నం చేయడంలో కృషి చేస్తున్న కళాకారులు, నటులు, వివిధ రంగాల నిపుణులు, శాస్త్రవేత్తలు, వ్యవస్థాపకులు తదితరాలని సత్కరిస్తారు. ఈ దశాబ్ద వేడుకల సమావేశం 2026 మే, జూనలో యూఎస్ఏలో జరుగునుందని టీటీఏ పేర్కొంది.

# సంపాదకీయం

## నూతన విద్యావిధానమంటే స్కూళ్లు మూయడమేనా?

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవలనే జిల్లాల వారీగా విద్యా సంబంధమైన సమాచారాన్ని విడుదల చేసింది. దాంతోపాటే 2023లో-24లో మొత్తం విద్యార్థుల నమోదు డేటా కూడా వుంది. విద్యారంగంలో ఏదో గొప్ప అభివృద్ధి వచ్చేసినట్టుగా ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పల పస ఏమిటో ఈ సమాచారం తేల్చివేసింది. అంతకు ముందుతో పోలిస్తే 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు కోటికి పైగా తగ్గిపోయినట్టు చెబుతున్నది. 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదయ్యారు. అయితే 2018-19లో సూళ్లలో నమోదు 26.02 కోట్లుగా వుంది. తర్వాతి ఏడాది అంటే 2019-20లో ఇది 1.6 శాతం పెరిగి, 26.45 కోట్లకు చేరుకుంది. అంటే 42 లక్షల కంటే ఎక్కువ మంది అదనంగా చేరారన్నమాట. వెనక్కుపోతే 2012-13లో కూడా 26.3 కోట్ల నమోదుగా వుంది. 2012-24 మధ్య దేశ జనాభా పెరుగుదలను కూడా లెక్కలోకి తీసుకుంటే ఈ తగ్గుదల మరింత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదు కావడాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. 21 లక్షల మంది పురుష విద్యార్థులు తక్కువగా నమోదు కాగా సంఖ్య పదహారు లక్షల మంది విద్యార్థినులు విద్యారంగాన్ని వదిలివెళ్లిపోయినట్టు చెబుతున్నది. నమోదు సంఖ్యను లెక్కగట్టడంలో గతంకన్నా మెరుగైన పద్ధతులు తీసుకువచ్చినట్టు మంత్రిత్వశాఖ పేర్కొంటున్నది. బహుశా అంతకు ముందు సంవత్సరాలతో పోలిస్తే సంఖ్యలు తగ్గిపోవడానికి ఇది కారణమై వుండొ చ్చునంటున్నది. అయితే ఈ తగ్గుదల ఆందోళనకరమైందనీ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆ శాఖే చెబుతున్నది. బీహార్ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఈ తగ్గుదల అత్యధికంగా వుందని గమనించడం చాలా ముఖ్యం. 2018-19లో బీహార్‌లో 2.49 కోట్లమంది విద్యార్థులు నమోదుకాగా ఇప్పుడు 2.13 కోట్లకు తగ్గిపోయారు (అంటే 35.65 లక్షల కంటే ఎక్కువగా తగ్గారు). ఉత్తర ప్రదేశ్‌లో 2018-19లో నమోదు 4.44 కోట్లు కాగా తాజా నివేదికలో ఈసారి 28.26 లక్షల మంది తగ్గి ఇప్పుడు 4.16 కోట్లకు చేరుకున్నారు. మహా రాష్ట్రలో గతంలో 2.32 కోట్ల మంది నమోదైతే తాజా నివేదికలో ఆ సంఖ్య 2.13 కోట్లకు పడిపోయింది. ఈ నివేదిక విడుదల తర్వాత ఈ తగ్గుదలకు కారణాలేమిటనే దానిపై వేర్వేరు నిపుణులు వేర్వేరు కారణాలు ముందుకు తెస్తున్నారు. విద్యా విధానంలో మార్పులు, ఆర్థిక కడగండ్ల పెరుగుదల, స్కాలర్‌షిప్ మొత్తాలు సకాలంలో విడుదల చేయకపోవడమో ఎగవేయడమో ముఖ్య కారణాలుగా వస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల కిందట ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ప్రయివేటు విద్యకే పెద్దపీట వేసింది. హర్యానా వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు ప్రయివేటు స్కూళ్లలో చేరిన విద్యార్థులకు సబ్సిడీలిచ్చి ప్రభుత్వ స్కూళ్లలో ఫీజులు పెంచాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యధిక భాగం (కాంగ్రెస్, బీజేపీ రెండింటి సర్కార్లు నడిచిన రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో సహా) ప్రభుత్వ స్కూళ్లను భారీ ఎత్తున మూసివేయడం లేదా కలిపేయడం జరిగింది. అంటే పిల్లలు మరీ ముఖ్యంగా పేద కుటుంబాలకూ దళితులకూ సంబంధించిన పిల్లలు వెళ్లవలసిన స్కూళ్లు దూరమై పోయాయి. ఎంత దూరమంటే వారు వెళ్లడమే మానుకునేంత. ఇక బాలికల విషయంలో అంత దూరం ప్రయాణించడంలో భద్రతా సమస్యలు మరింత నిరుత్సాహ పరుస్తున్నాయి.2018-19 మధ్య 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని యు.డి.ఐ.ఎస్.సి (యుడైస్) 2022 నివేదిక పేర్కొంటున్నది. 2024లో యూపీ ప్రభుత్వం 27 వేల పాఠశాలలు మూసివేసింది. ప్రత్యేకించి బీహార్, మహారాష్ట్రలో ప్రయివేటు స్కూళ్లు ఉధృతంగా ప్రారంభమవుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో విద్యార్థుల నమోదు తగ్గడం, ఉత్తరప్రదేశ్‌లో స్కూళ్ల మూతలు చూస్తుంటే కేవలం ప్రయివేటు స్కూళ్లలో నమోదు పెరగడం ఒక్కటే సమస్యను పరిష్కరించలేదని అర్థమవుతుంది. విద్యార్థుల నమోదు పెంచడానికేగాక వారు కొనసాగేలా చూడాలన్నా ఉచిత ప్రభుత్వ విద్య అందించడం ఏకైక మార్గమని కేరళ అనుభవం మనకు నొక్కి చెబుతుంది. విద్య నాణ్యత పెంచేందుకూ అదే మార్గం. 2021-22లో కేరళలో స్థూల నమోదు నిష్పత్తి (జి.ఇ.ఆర్) 41.3 శాతంగా వుంది. జాతీయ సగటు 28.4 శాతం కన్నా ఇది చాలా ఎక్కువ. ఒక నిర్దిష్ట వయో బృందంలో ఉన్నత విద్యా భాగస్వామ్యం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడానికి జి.ఇ.ఆర్ కీలక సూచిక. తాజాగా 2023-24 నివేదికలో కూడా కేరళ నమోదు సంఖ్యలు ఎంతో ప్రోత్సా హకరంగా వున్నాయి. ఈ రాష్ట్రంలో బాలికల చేరిక అబ్బాయిలను మించి వుండటం నిజంగా ప్రశంసనీయమైన విషయం. విద్యారంగంపై ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం పెట్టే ఖర్చు, ఉపకార వేతనాలు సకాలంలో చెల్లించడం, స్కూళ్లలో ఆరోగ్యవంతమైన సుహృద్భావ పూర్వకమైన వాతావరణం కోసం కేటాయింపు ఇవన్నీ విద్యార్థుల నమోదు పెరగడానికి, నిలబడటానికి దోహదం చేస్తున్నాయి. యుడైస్ తాజా నివేదిక వెల్లడించే అంశాలు విద్యార్థుల సమస్యల కోణం నుంచి కూడా చూడాలి. ప్రత్యేకించి పేదలు సామాజికంగా అణగారిన వర్గాల పిల్లలు అనేక రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిశీలించాలి. చాలా స్కూళ్లలో అమ్మాయిలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు కూడా లేవని ఈ నివేదిక చెబుతున్నది. ఉన్నవాటిలో చాలా చోట్ల తలుపులు లేవు. చాలా బడుల్లో మంచినీటి సదుపాయం లేదు. అనేక స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో వున్నాయి. తరగతి గదుల్లోకి వేటలుతురే రాదు. కుర్చీలు, టేబుళ్లు కూడా వుండవు. అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉద్యోగులు పిల్లలపై అఘాయిత్యాలకు, లైంగిక దాడులకు పాల్పడిన ఘటనలు జరిగాయి. దేశంలో అత్యధిక చోట్ల స్కూళ్లలో కులవివక్ష సంఘటనలు లెక్కలేనన్ని జరిగాయి.విద్యారంగంలో విచారకరమైన ఈ పరిస్థితికి ఇవన్నీ కారణాలే. చాలా రాష్ట్రాల్లో ప్రస్ఫుటంగా కనిపించే పెద్ద లోపం ఏకోపాధ్యాయ పాఠశాలలు పెద్ద సంఖ్యలో వుండటం. ఉదాహరణకు ఒకే టీచరు నాలుగు నుంచి ఆరు క్లాసులు ఇంకా ఎనిమిది క్లాసులు కూడా చూసుకునే పరిస్థితి వుంది. ప్రభుత్వ నివేదికల ప్రకారం 2023-24లో భారత దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 1,10,971 వున్నాయి. ఇలాంటి పాఠశాలల్లో 89 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, గోవా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా వున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా వుండగా కేరళలో కూడా కొన్ని వున్నాయి. కాని వాటిలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో 20 మంది కన్నా తక్కువగా పిల్లలున్నారు. కేరళలోనైతే వాటిలో సగటున పదిమంది పిల్లలున్నారు. నిజానికి కేరళలో ఏకోపాధ్యాయ పాఠశాలలు అతి తక్కువగా వుండగా వాటిలో పిల్లల సంఖ్య కూడా దేశంలోకెల్లా తక్కువగా వుంది. సగటున ఒక ఏకోపాధ్యాయ పాఠశాలలో 70, బీహార్‌లోనైతే 96 మంది పిల్లలు వున్న పరిస్థితితో పోలిస్తే ఇది చాలా మెరుగు. అందువల్ల ఇక్కడ ప్రభుత్వ తాజా నివేదికలో ఆందోళన కలిగించేది పిల్లల నమోదు తగ్గిపోవడం ఒక్కటే కాదు. పాఠశాలల్లో వసతులు అధ్వాన్నంగా వుండటం, చాలా స్కూళ్లలో బోధనా ప్రమాణాలు కూడా దారుణంగా వుండటం. ఈ విషయంలోనూ కేరళ పరిస్థితి చాలా మెరుగ్గా వుంది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమంటే కేరళలో ప్రభుత్వ పాఠశాలల్లో పారాటీచర్లు, కాంట్రాక్టు టీచర్ల నియామకమే లేదు. అక్కడ టీచర్ల ఉద్యోగాలు పర్మనెంటు పోస్టులు. వారు తమ బోధనా నైపుణ్యాన్ని బోధనా పద్ధతులను నిత్యం మెరుగు పర్చుకుంటుంటారు. ఆ ప్రక్రియపై పర్యవేక్షణా నిరంతరంగా సాగుతుంటుంది. దీంతో పోలిస్తే యూపీలో 24 వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో ఆదేశాల ఉపాధ్యాయులు వున్నారు. ఎనిమిదో తరగతి వరకూ బోధించేందుకు గాను వీరికి రూ.7వేలిస్తారు. వారిలో చాలా మంది అవసరమైన అదనపు ఆదాయం కోసం టైలర్లు, ఆటో డ్రైవర్లు, దుకాణాల్లో సహాయకులుగా పని చేస్తుంటారు. అంతేగాక 1,42,000 విద్యా మిత్రలను కూడా వార్షిక కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకున్నారు. ఏ క్షణంలోనైనా ఉద్యోగం ఊడిపోవచ్చుననే భయంలో కొట్టుమిట్టాడే వారు బోధనపై శ్రద్ధ పెట్టడం ఊహకందని విషయం. ఇంతేగాక ప్రభుత్వ పాఠశాలల్లో లక్షమంది ప్రిన్సిపాళ్లు, టీచర్ల పోస్టులు ఖాళీ పడి వున్నాయి.

# భారతీయ సినిమా పితామహులు ఫాల్కే

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గురించి భారత దేశములో తెలియని వారు ఉండరేమో. భారతీయ సినిమాకు గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. భారతీయ సినిమాకు పితామహుడుగా భావించబడే ఫాల్కే జన్మదిన సందర్భంగా 1963లో ఈ పురస్కారం ఏర్పాటు చేయబడింది. అయితే ఫాల్కే గురించి మాత్రం చాలా మందికి తెలియ దంటే ఆశ్చర్యం కలుగ మానదు. భారతీయ సినిమా పరిశ్రమ ప్రపంచంలోనే అతిపెద్ద పరిశ్రమలలో ఒకటి. ఎన్నో వేల కుటుంబాలకు జీవనాధారంగా ఉంటూ, కోట్ల ప్రజానీకానికి వినోదాన్ని, ఆటవిడుపునూ అందిస్తున్న సాధనం సినిమా. భారత సినీ పరిశ్రమకు ఆద్యునిగా పేరు గాంచింది దాదాసాహెబ్ ఫాల్కే. అతను అసలు పేరు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే. 1896లో అతను బొంబాయి లోని వాట్సన్ హెూటల్‌లో ఏసుక్రీస్తు చరితం పై ప్రదర్శించ బడిన సినిమాను చూడటం జరిగింది. ఆ ప్రభావంతో అతను హైందవ దేవతలను చూపుతూ సినిమాలు తియ్యాలన్న సంకల్పానికి వచ్చారు. 1913లో అతను తీసిన రాజా హరిశ్చంద్ర సినిమాతో మొదలైన అతను సినీ జీవితం 19 సంవత్సరాలు సాగింది. సినీ నిర్మాతగా, దర్శకుడుగా, స్క్రీన్‌ప్లే-రచయితగా ఈ కాలంలో అతను 95 చిత్రాలను, 26 లఘుచిత్రాలను రూపొందించారు.

1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30 న జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించ బోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికం లోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు. ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో ఫాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగి పోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు.



పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించే వారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించే వారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అంద జేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు..1971 లో ఆయన గౌరవార్థం ఇండియా పోస్ట్ ప్రత్యేక స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఫిబ్రవరి 16, 1944 న మరణించారు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, ఆయన జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచక పోవటం శోచనీయం.

# అలుపెరుగని పోరాట యోధుడు

నరెడ్ల శ్రీనివాస్ అంటే తెలియకపోవచ్చు కాని, లోక్‌సత్తా శ్రీనివాస్ అనగానే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. చాలా మంది ఆయనను లోక్ సత్తా శ్రీనివాస్ అనే పిలిచేవారు. సామాజిక న్యాయం, ఉద్యమాలకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచారు. ఉత్తర తెలంగాణలో గత ఆ నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన సామాజిక ఉద్యమా లతో ఆయన భాగస్వామ్యం లేని ఉద్యమమే లేదంటే అతిశయోక్తి కాదు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో గత పాతికేళ్లుగా ఆయనకు విడదీయరాని సంబంధం ఉంది. లోక్ సత్తా అంటే శ్రీనివాస్. శ్రీనివాస్ అంటే లోక్ సత్తా అని పేరెన్నిక గన్నారు. అవినీతి, అన్యాయాలు అక్రమాలపై నిరంతరమైన పోరాటాలు చేశారు. ఎన్నో విజయాలు సాధించారు. కరీంనగర్ లో ఉన్న అన్ని ఉద్యమ వేదికలు ఆయనవే. గత సామాజిక ఉద్యమా లతో ఆయనకు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. ఆయన ప్రతి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వాస్తవానికి ఉద్యమాలను నిర్మించారంటే సమంజసంగా ఉంటుంది. ఉద్యమాల నిర్వహణలో అలుపెరగక, ఏనాడూ రాజీ పడక, మొక్కవోని ధైర్యంతో, చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో, అకుంఠిత కార్యదీక్ష తో, అంకిత భావంతో, అన్నింటినీ మించి చిత్తశుద్ధితో, ఉద్యమాలలో మమేకమైన పోరాట యోధుడు. 1955లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో నిరుపేద కుటుంబంలో నరెడ్ల శ్రీనివాస్ జన్మించిన శ్రీనివాస్... యూనియన్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ మీద కొంత కాలంగా రాష్ట్రం విడిచి వెళ్ళిన సందర్భంలోనూ, ఏనాడూ ఉద్యమ కార్యాచరణను ఆయన వదిలి పెట్టలేదు. వినియోగదారుల మండలి తరపున వందలాది కేసులు వేసి హక్కులను పరిరక్షించేందుకు కృషి చేశారు. అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించడం లో కృషి చేసిన వారిని సన్మానించి ప్రోత్సహించేవారు. పాలకుల తప్పులను, ప్రభుత్వ పాలసీల్లోని లోపాలను ఎత్తి చూపడంలో, ప్రజాసమస్యలతో పాటు, సామాన్య బాధితుల న్యాయం కోసం పోరాడ డంలో ఆయన వ్యక్తిత్వం అనన్య సామాన్యం. ఉమ్మడి రాష్ట్ర వినియోగదారుల మండలి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందరికీ అందు బాటులో ఉండేలా కిరాయి ఇల్లు వేదికగా, కరీంనగర్ వినియోగదారుల మండలి నిర్వాహక బాధ్యునిగా, వేలాది కేసులను ఆయన పరిష్కరించారు. అన్యాయానికి గురైనవారు తమకు న్యాయం తప్పక జరుగుతుందని నమ్మకంతో, లోక్‌సత్తా ఆఫీసును వెతుక్కుంటూ వచ్చేవారు. వారి సమస్య పరిష్కారం అయ్యే దాకా సలహాలు సూచనలు అందించడమే కాక, వెంట ఉండి సహకరించే వారు. హుజురాబాదులో జన్మించిన 69ఏళ్ళ శ్రీనివాస్...విద్యార్థి జీవితంలోనే ప్రగతిశీల భావాలు కలిగి, ఆనాటి పోరాట, విప్లవ యోధుల సాహచర్యంతో ఎదిగారు. 1970వ దశక ప్రారంభంలో మిత్రులతో కలిసి హుజురాబాద్‌లో సాహితీ సంస్థ స్థాపనకు చొరవ చూపి, మహాకవి శ్రీశ్రీని ఆహ్వానించి, హుజురాబాద్ లో సమావేశాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి, కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగంలో చేరారు. ప్రగతి శీల, భావజాల పరిధిని విస్తృత పరుచుకుని, తన లాంటి భావాలున్న వారితో జత కట్టారు. ఒకనాడు జర్నలిస్టులకు వేదికగా, ఎందరో జర్నలిస్టులను తయారు చేసి, జర్నలిస్టుల తయారీ కర్మాగారంగా విలసిల్లిన, విజయ కుమార్ సంపాదకత్వంలో వెలువరించిన 'జీవగడ్డ పత్రికలో వారం వారం 'పెన్నుపోటు' పేర కాలమిస్టు గా పని చేశారు. ఆకాలంలో జీవగడ్డలో పని చేసిన అల్లం నారాయణ, ఘంటాచక్రపాణి, ఆనాడు జిల్లాలో విధులు నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్టు మిత్రులు దేవులపల్లి అమర్, దామెర్ల సాయిబాబా, ఎస్. కే.జకీర్ తదితరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగ దారుల పరిరక్షణ చట్టం కింద, రశీదో, బిల్లో, ఏ చిన్న ఆధారం తోనైనా సరే, ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోస పోయిన వినియోగ దారులకు లక్షలాది రూపాయల నష్ట పరిహారాలు వచ్చేలా కృషి చేశారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని మరొక ఆయుధంగా చేసుకుని సామాన్యు లకు అండగా నిలిచారు. ఈ చట్టం కింద భూ కబ్జాలు, గ్రానైట్ రాళ్ళ సంభకోణాల లాంటివి బహిర్గత పరిచి, ప్రభుత్వానికి కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చారు. లోక్ సత్తా బాధ్యునిగా, జయప్రకాష్ నారాయణను కరీంనగర్ పలు మార్లు రప్పించి, చిత్తశుద్ధితో పని చేశారు. సమాజంలోని అవినీతి అక్రమాలపై అలుపెరుగని, అవిశ్రాం త పోరాటం చేసి, ఆశయ సాధనకు కృషి చేసిన పోరాట యోధుడు, నరెడ్ల చివరికి కరోనా మహమ్మారి తోనూ పోరాటం చేసి, ఓటమి పాలై, పోరాట యోధుని గానే 2021 ఫిబ్రవరి 15న తనువు చాలించారు. ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తి దాయకం అయిందనేది వాస్తవం.

## జీవనశైలి మార్పులతో వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంచుకోలేమా!

కొత్త సంవత్సరాలు వస్తున్నాయి, పోతున్నారు. కోటి ఆశల మూటలు తోడ్కొని వస్తూనే ఉన్నాయి. వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన, కుటుంబపరమైన బాధ్యతలతో జీవితం పయనిస్తున్నది. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఇతర రంగాల్లో ముందుకు పోగలుగుతాం. వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యానికి తీసుకోవలసిన నిర్ణయాలను నేడైనా సదృఢ కంపల్పంతో తీసుకుందాం. మన జీవనశైలిని మరింత సానుకూల దిశగా దశల వారీగా మార్చుకుందాం, ఆరోగ్య సౌభాగ్యాలను పెంచుకుందాం. మనం తీసుకోవలసిన లక్ష్యాలు అతి క్లిష్టమైనవి లేదా అతి సులభమైనవిగా ఉండకూడదు. అసాధ్యమైన లక్ష్యాలను ఎంచుకున్నపుడు వైఫల్యాలు వెక్కిరించి మానసిక విశ్వాసం సన్నగిల్లుతుంది. అతి స్వల్ప లక్ష్యాలను ఎంచుకున్నపుడు మన శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగపడవు. నేటి అసౌకర్యం రేపు సానుకూల సౌకర్యంగా మారి మన జీవనశైలిని సుసంపన్నం చేయాలి. దినచర్యను నిశితంగా పరిశీలిద్దాం. అవసరమైన స్వల్ప మార్పులను చేసుకుందాం. మన కండర, మానసిక ఆరోగ్యానికి వేకువ జామున నిద్ర లేచే ప్రయత్నం చేద్దాం. ఉదయ భానుడి కిరణాలు సోకుతున్న వేళల్లో సైక్లింగ్, వాకింగ్ లేదా స్విమ్మింగ్, జాగింగ్, యోగా, ప్రాణాయామం, లేదా ధ్యానం చేయడానికి సమయం కేటాయిద్దాం. నిన్నటి కన్న నేడు కుటుంబంతో గడిపి సమయాన్ని పెంచుదాం. మన ఆదాయ వ్యయాలను అధ్యయనం చేసి అనవసర వ్యయాలను తగ్గిస్తూ పొదుపుకు పట్టం కడదాం. ప్రతి రోజు సరైన నిద్రకు తగు సమయాన్ని కేటాయిద్దాం. నిద్ర లేమి సమస్య పలు అనారోగ్యాలకు హేతువు అవుతుందని తెలుసుకుందాం. మన ఎదుగుదలకు ఉపకరించే నూతన అభిరుచులను పెంచుకోవడానికి కొత్త వ్యక్తులతో లేదా సృజనశీల సమూహాలతో సంబంధాలను పెంచుకుందాం. పొగ లేదా మద్యం తాగే అలవాటుగా వారు దానిని నేడైనా తగ్గించడానికి కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు పరుద్దాం. పీచు పదార్థాలు అధికంగా ఉన్న శాకాహారాలను మన మెనూలో చేర్చుదాం. ఏడాదిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షకు చేసుకునే అలవాటును ప్రారంభిద్దాం. మన ఇంటి లేదా కార్యాలయ లేదా విద్యాలయ ప్రాంగణాల్లో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ మొక్కలను దత్తత తీసుకొని వాటి ఆలనాపాలనా చూసుకుంటూ మానసిక సంతోషాన్ని పెంచుకుందాం. మన ఇంటికి లేదా కార్యాలయానికి చేరుకోవడానికి లిఫ్ట్‌కు బదులు మెట్ల మార్గాలను ఎంచుకొని ఆరోగ్యాలను పదిల పరుచుకుందాం. ఏడాదిలో కనీసం రెండు సార్లు సెలవుల్లో కొత్త ప్రదేశాలను దర్శించడానికి ప్రయాణ ప్రణాళికలు అమలు పరుద్దాం. మనం ప్రేమించే వ్యక్తులతో పాటు మనల్ని ప్రేమించే వ్యక్తులతో గడపడానికి కొంత సమయం కేటాయిద్దాం. రోజు దాదాపు 4 లీటర్ల నీటిని తాగడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కఠిన నిర్ణయాలను నేటి రోజున తీసుకుందాం. అమలు పరచవలసిన నూతన జీవనశైలి మార్పుల గూర్చి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుందాం, మన సంపూర్ణ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రుజువు చేద్దాం.

# మహిళా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత పౌండేషన్ కార్యాలయంలో టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం తో తేదీ 17 ఉదయం 10 గంటలకు మహిళా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఐక్యత పౌండేషన్ సభ్యులు తెలియజేశారు. చదువుకున్నటువంటి యువతులు మహిళలు పదవ తరగతి ( పాస్/ఫెయిల్ ), ఇంటర్మీడియట్ డిగ్రీ డిప్లొమా , ఐటిఐ , నర్సింగ్ ఏ కోర్సు చదువుకున్న వాళ్ళైనా సరే 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న వాళ్లు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగం సాధించాలని వారు తెలియజేశారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీకి సంబంధించినటువంటి ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని, సెలెక్ట్ అయినటువంటి వారికి కల్వకుర్తి పట్టణం నుంచి రోజు కంపెనీ ఉచిత బస్సు ఏర్పాటు చేస్తుందని , రెండు పూటలా భోజనం కంపెనీ ఏర్పాటు చేస్తుందని ఇ.ఎస్.ఐ , పి.ఎఫ్ లాంటి సౌకర్యాలు కంపెనీ కల్పిస్తుందని తెలిపారు. విద్య వైద్యం ఉపాధి లక్ష్యంగా నియోజకవర్గంలో ఎన్నో సేవలు చేస్తున్నటువంటి ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మహిళలు సొంత గుర్తింపు పొందాలని స్వయం ప్రతిపత్తిన జీవించాలనే లక్ష్యంతో మహిళల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని కాబట్టి కల్వకుర్తి పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంత మహిళలు యువతులు ఈ మెగా జాబు మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలని చెప్పి ఈ సందర్భంగా వారు తెలియజేశారు.




# టీచర్ గైర్హాజర్ తల్లిదండ్రుల ఆగ్రహం

### పంట పొలాల్లో తిరిగి పిల్లలకు ఏమైనా జరిగితే బాధ్యులు ఎవరు అంటున్న పిల్లల తల్లిదండ్రులు.

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్** : మండలంలోని జగ్గంపల్లిలో ఏకోపాధ్యాయ పాఠశాల నడుస్తుంది. సేవాలాల్ జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఆప్షనల్ హాలిడే ప్రకటించడంతో ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు డ్యూటీకి రాలేదు. వేరొక టీచర్ ను పంపి సర్దుబాటు చేయాల్సిన కాంప్లెక్స్ హెచ్ఎం ఎవరినిపంపక పోవడంతో 10:40 దాటినా స్టూడెంట్లు పంట పొలాలు ఆరుబయట ఆడుకొంటూ కనిపించారు. పిల్లల తల్లిదండ్రులు గమనించి టీచరు రాలేదని పిల్లలుబయట పంటపొలాల వెంబడి తిరుగుతూ ఆడుకుంటున్నారని మా పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరంటూ కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్ రెడ్డికి ఫోన్లో మాట్లాడారు. పాఠశాలకు టీచరు రావడంలేదని చెప్పలేదు ఆలస్యంగా చెప్పారని అనడంతో ప్రభుత్వమే సెలవు ఇవ్వడంతో మాకు ముందుగాచెప్పలేదనడం ఎంతవరకు సమంజసం అని కాంప్లెక్స్ హెచ్ఎం తీరుపై మండిపడ్డారు. దీంతో కాంప్లెక్స్ హెచ్ఎం అప్పటికప్పుడు ఆగమేఘాలపై ఓ ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించారు. కాంప్లెక్స్పరిధిలోని పాఠశాలలపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కాంప్లెక్స్ హెచ్ఎం పై ఆరోపణలు విని పిస్తున్నాయి. ఈ విషయమై కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్రెడ్డిని వివరణ కోరగా సేవాలాల్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుడు సెలవుతీసుకున్నారు. విషయం నాకు ముందురోజు చెప్పలేదని ఆలస్యంగా సమాచారమిచ్చారని అందువల్లఉపాధ్యాయుడిని పంపలేదని చెప్పడం కొసమెరుపు.

# సేవాలాల్ జయంతి వేడుకలు

## బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో చేర్చాలి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని మునుపెన్నడు కనీ విని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన కడ్తాల్ మండల బంజారా ముద్దుబిడ్డలకు అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు పెద్దలకు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న బంజారా ముద్దు బిడ్డలు పార్టీలకతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని సేవాలాల్ జయంతిని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే బంజారా గ్రామపంచాయతీని రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటినుండి మండలంలో గాని రాష్ట్రంలో ఎక్కడైనా సరే గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చిన తన ప్రాణాన్ని అడ్డుపెట్టి కాపాడుకుంటానని తెలిపారు. ఇప్పటినుండి గిరిజనులు ఎవరు చేతి కింద పని చేసి బతకాల్సిన అవసరం లేదని తన జాతిజనుల కోసం పోరాడాలని సూచించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు జిల్లా గిరిజన నాయకులు మండల గిరిజన నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచులు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన మీనాక్షి నటరాజన్



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో రాహుల్ గాంధీ టీంలో కీలకంగా పనిచేసిన మీనాక్షి నటరాజన్ ను నియ మించడంపై తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ప్రారంభమైన శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు ఘనంగా ప్రారంభమైంది. భక్తులు అధిక సంఖ్యలో పూజా మరియు హెూమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని తమ కోరికలు నెరవేరాలని స్వామివారిని కోరారు. అనంతరం భక్తులు సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధులలో స్వామివారి నామస్మరణంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్






## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు మన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి మండల కేంద్రం లో గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. తన ఆట పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. శ్రీ సేవాలాల్ మహరాజ్. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వివిధ తండాల గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు , సింగిల్ విండో డైరెక్టర్లు మెంబర్స్, గిరిజన నాయకులు మహిళలు పాల్గొనడం జరిగింది.


# మూడు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమా

## రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ రైతన్నలకు త్వరలో జమ చేయనున్న ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సాహకరంతో రైతు భరోసా నిధులు విడుదల. నిధులు అకౌంట్ లో జమైన నందున హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలుప్రజలు,రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మకూడదు,ఒక్క ఒక్కటిగా హామీలను అమలు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎకరాలు ఉన్నటువంటి రైతులకు అకౌంట్ లో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారని రైతులకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లపుడు మొదటి ప్రాధాన్యత రైతేనని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు ప్రజలు రైతులు నమ్మకూడదని అన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి 23వ అధ్యాయం బ్రహ్మోత్సవములు



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జహీరాబాద్ పట్టణం లోని,మహీంద్రా అండ్ మహీంద్రా కాలానిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి 23వ అధ్యాయం బ్రహ్మోత్సవములు మహేంద్ర కాలనీ పస్తాపూర్ జహీరాబాద్ నందు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉత్సవాలు మొదటగా ఆదివారము అనగా 16.2. 2025 రోజు ఉదయం 8 గంటలకు 108 కలిసొమ్ములతో కలిశాభిషేకం, ద్వజారోహణము జరుపబడును 17.2.2025 సోమవారము సాయంత్రము 7 గంటలకు రాయబారం మహెూత్సవము అనగా స్వామివారిని దేవేరులను ఎదురుకోలు కార్యక్రమం 18. 2. 2025. మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి శాంతి కళ్యాణము అత్యంత వైభవంగా జరుపబడును సాయంత్రం నాలుగున్నర గంటలకు స్వామివారి శేష వాహనము పస్తాపూర్ పురవీధులలో ఊరేగింపు, 19.2.25 ఉదయము 9 గంటలకు సుదర్శన హెూమము జరుపబడును, సాయంత్రము 5 గంటలకు గరుడ వాహనంపై స్వామి జహీరాబాద్ పురవీధులలో స్వామివారి ఊరేగింపు జరపబడును 22 2025 గురువారము ఉదయం ఎనిమిది గంటలకు ధ్వజ అవరోహణము జరుపబడును తదుపరి సంతానార్తులకు గరుడ ప్రసాద్ ఇవ్వబడును ఉదయం 9 గంటలకు మహా పూర్ణాహుతి కొట్లాలు చక్ర తీర్థము కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు ద్వాదశ అనగా 12 ప్రదక్షిణములు స్వామివారి గుడి చుట్టూ భక్తులచే పల్లకి సేవ తదుపరి స్త్రీ పుష్ప యాగము స్వామివారికి వివిధ రకాలుగా ట్రై రకాల పూలతో స్వామివారికి పుష్ప యాగము తదుపరి పురోహితులచే భక్తులకు ఆశీర్వచనాలను ఇవ్వబడునని తెలియజేశారు.

# మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలి

## పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం వివిధ డివిజన్లలో పర్యటించి పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 15వ డివిజన్ ఎస్ టి కాలనీ లో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 18 వ డివిజన్ హనుమాన్ నగర్ లో కొత్తగా యుజిడి నిర్మించిన నేపథ్యంలో శిథిలమైన రోడ్డును పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాడుకలో లేని మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరగా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లూరు రోడ్డులో పెద్ద కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. నీటి సౌకర్యం కల్పించి సులబ్ మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డ్ గా ఉపయోగపడుతున్న స్థలాన్ని అప్పగించవలసిందిగా ఎన్ టి పి సి అధికారులకు లేఖ రాయడంతో పాటు ఆ స్థలంలో డి ఆర్ సి సి కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. అనంతరం 39 వ డివిజన్ మాతంగి కాలనీ సందర్శించారు. కాలుష్యం కారణంగా బావుల్లో నీరు కలుషితమయిన నేపథ్యంలో మంచి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో అందుబాటులో ఉన్న పంపిణీ లైన్లను మెయిన్ లైన్ తో త్వరగా అనుసంధానించి సాధ్యమయినంత త్వరగా రక్షిత మంచి నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ స%శీ%ధర్బంగా అదనపు కలెక్టర్ వెంట ఇ ఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, నాగ భూషణం ,సూపర్ వైజర్ సారయ్య ,శశి తదితరులు ఉన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న పోస్టల్ క్రికెట్ పోటీలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణంలో పోస్టల్ డిపార్ట్మెంట్ డివిజన్ స్థాయి రెండో రోజు క్రికెట్ పోటీలు పోటీలకు ముఖ్యఅతిథిగా వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ భూమయ్య హాజరయ్యారు. సందర్భంగా ఆయన షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన విజేత సామ సత్యపాల్,సామ శ్రీనివాసులు,మరియు ద్వితీయ బహుమతి మోహన్ నాయక్, తులసిరాం కు బహుమతులు అందజేశారు. అనంతరం క్రికెట్ పోటీలలో వంగూరు జట్టు జడ్చర్ల జట్టుపై 8 వికెట్ల తేడాతో గెలుపొందడం జరిగింది. రేపు సెమీఫైనల్. ఫైనల్ మ్యాచ్లు ఉంటాయని ఆర్గనైజర్లు కృష్ణ నాయక్ శ్రీను నాయక్ రవీంద్రనాథ్ రవీందర్ శ్రీనివాస్ తెలియజేశారు.

# ఘనంగా సంతు సేవాలాలు 286 వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. తన ఆట పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అజీమ్ , గిరిజన సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన తెలంగాణ జాతిపిత కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి ఒకటి శ్రీధర్ లు బి.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జయంతి సందర్భంగా ముందస్తు జన్మదిన వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కె.సి.ఆర్ పాలనలో తెలంగాణ పచ్చదనంతో పాడి పంటలతో కళకళలాడింది అని అని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు అని మళ్ళీ కె.సి.ఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు అన్నారు. భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధి కోసం కె.సి.ఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నందిమళ్ళ.అశోక్,మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, కంచే.రవి,స్టార్.రహీమ్, హేమంత్ ముదిరాజ్,చిట్యాల. రాము, జో హెబ్బ్ హుస్సేన్, ఆరీఫ్,క్రాంతి కుమార్, నీలంభాను,రఘుయాదవ్ పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ పటిష్టం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



## రూ.200 కోట్లతో శ్రీనివాసపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం

## విద్యార్థులకు దుస్తులు,విద్యా ఉపకారణాల పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘ రెడ్డి

**వనపర్తి ఫిబ్రవరి 15 (అగ్ని ధార న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని..గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ చేసిన విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని సూచించారు.రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బి

# మంచినీటిని పరిశీలించిన మున్సిపల్ అధికారులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి పట్టణంలో త్రాగునీరు దుర్వాసనతో కలుస్తమై వస్తున్నా నీటిని మున్సిపల్ అధికారులు పరిశీలించారు. వనపర్తి పట్టణంలోని 28, 29 వార్డ్ ఆర్టీసీ కాలనీ, సాయి నగర్ కాలనీలలో గత కొద్ది రోజులుగా రామన్ పాడు వాటర్ పైప్ లైన్ ఎక్కడో దెబ్బ తినడం వల్ల, త్రాగే నీరు, దుర్వాసనతో కూడిన కలిసితమైన నీరు వస్తుందని మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు ఫిర్యాదు చేసినారు దీనికి స్పందించని అధికారులను శనివారం నాడు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్లు ప్రేమ్ నాథ్ రెడ్డి, గోపాల్ యాదవు లు మునిసిపాలిటీ కమిషనర్ను, మునిసిపల్ డి ఈ, సంబంధిత అధికారులను, నీటి సరఫరా సిబ్బందిని ప్రత్యక్షంగా తీసుకొని వచ్చి, కలుషితమైవస్తున్న నీటి శాంపిళ్లను అధికారులకు చూయించడమైనది,దుర్వాసనతో కూడివస్తున్న నీటిని పరిశీలించిన అధికారులు,వెంటనే స్పందిస్తూ పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

# సింగరేణి లో మొదటి ఎన్ కౌంటర్ లో అమరుడు దేవూరి శేషగిరిరావు.

## 77వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఏఐటియుసి నాయకులు.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి లో మొట్టమొదటి ఎన్ కౌంటర్ లో అమరుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి వ్యవస్థాపకుల్లో ఒకరైన అమరజీవి కామ్రేడ్ దేవూరి శేషగిరిరావు 77వ వర్ధంతి సందర్భంగా శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమం శేషగిరిరావు చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో ఉద్యోగం కోసం వచ్చిన దేవూరి శేషగిరిరావు ఆనాడు నిజాం నిరంకుశ పాలన లో తీవ్ర నిర్బంధకాండలో ఆనాడు కార్మికులు ఎలాంటి హక్కులు, స్వేచ్ఛ, రక్షణ సౌకర్యాలు లేని దుర్భర పరిస్థితుల్లో, దోపిడీ పీడనకు గురవుతూ బ్రతుకుతున్న చీకటి రోజుల్లో, రోజూ చాలిచాలని జీతాలతో కార్మికుల దుర్భర జీవితాలను చూసి చలించి శేషగిరిరావు కార్మికుల ను చైతన్య పరిచి 1938 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను అజ్ఞాతంగా ఏర్పాటు చేసి కార్మిక వర్గ హక్కుల కోసం ఉద్యమాలు చేయడం వల్ల, ఆ పోరాట ఫలితంగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ రద్దు అయిందని, కార్మికులందరు పర్మినెంట్ కావడం జరిగిందని వారు పేర్కొన్నారు. భూగర్భ గనుల్లోకి మహిళా కార్మికులను దింపడం రద్దు అయిందని వారు తెలిపారు. 1939 లో శేషగిరిరావు నాయకత్వం లో రహస్యంగా మిలిటెంట్ పోరాటాలను ఉధృతం చేయడం జరిగిందని వారన్నారు. 1942 మే 1 న మేడే నాడు అజ్ఞాతంగా కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రాపురం అడవుల్లో మొదటి మహాసభ జరిగిందని, యూనియన్ నాయకత్వాన్ని బహిరంగంగా ప్రకటించారని వారు పేర్కొన్నారు. ముగ్దూం మోహియొద్దీన్ నేతృత్వంలో సర్వదేవబట్ల రామనాథం, దేవూరి శేషగిరిరావు, రాజ్ బహదూర్ గౌర్, మనుబోతుల కొంరయ్య, పర్స సత్యనారాయణ, పులిపాక రాజయ్య లతో ఆనాడు యూనియన్ కమిటి ఏర్పాటు అయిందని వారు పేర్కొన్నారు. రామనాథం అధ్యక్షులు గా, శేషగిరిరావు ప్రధాన కార్యదర్శి గా యూనియన్ కార్యకలాపాలను ఉధృతం చేశారని వారు అన్నారు. ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొంటూ సింగరేణి కార్మికోద్యమాన్ని ముందుకు నడిపించిన అమరుడు శేషగిరిరావు అని వారన్నారు. సింగరేణి కార్మికులతో భద్రాచలం సమీపంలో రహస్యం గా సమావేశం




ముగించుకుని వెళుతున్న శేషగిరిరావు ను తన అనుచరులు రంగయ్య, పాపయ్య లను ఒక ఇన్ఫార్మర్ ఇచ్చిన సమాచారం తో నెల్లిపాక అడవుల్లో నిజాం రజాకార్ల సైన్యాలు 1948 ఫిబ్రవరి 15 న ఎన్ కౌంటర్ చేసి చంపారని వారు పేర్కొన్నారు. శేషగిరిరావు మరణించిన వారి ఆశయ సాధన కోసం యూనియన్ మరింత పటిష్టంగా ఉంటూ కార్మికుల వెన్నంటి ఉంటూ అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, ఎం.ఎ.గౌస్, ఎ.వి.ఎస్ ప్రకాశ్, తాళ్ళపెల్లి మల్లయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళు లు అర్పించారు.

# జిల్లేల చిన్నారెడ్డిని కలసిన బి.ఆర్.ఎస్ బృందం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి చేసి సాధించిన బైపాస్ రోడ్డు,పాలిటెక్నిక్ దురస్థు వసతి గృహాల పునః నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని బైపాస్ రోడ్ కోసం 73కోట్లు,పాలిటెక్నిక్ దురాస్తు కోసం 22కోట్లు మంజూరు అయినాయని వాటిని వెంటనే ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.అదేవిధంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాధించిన ఐ.టి టవర్ నిర్మాణం చేపట్టినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు స్పందించిన చిన్నారెడ్డి ముమ్మాటికీ ఐ.టి.టవర్ మంజూరు నిరంజన్ రెడ్డి కృషి అని భవిష్యత్తు తరాలకోసం నిలబెట్టడం జరిగిందని అన్నారుఅదేవిధంగా బై పాస్ రోడ్డు పాలిటెక్నిక్ పునఃనిర్మాణం నిలిచిపోయిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శిగంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్,మండల యువత అధ్యక్షులుచిట్యాల.రాము,మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహేబ్ హుస్సేన్,వజ్రాల.రమేష్ ఉన్నారు.

# వృద్ధ దంపతులకు సహాయం




**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 15.:** మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న టువంటి హెూంగార్డు దాసరి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో. .సీఐ శశిధర్ రెడ్డి, చేతుల మీదుగా వృద్ధురాలికి నిత్యవసర సరుకులతోపాటు,ఆర్థిక సహాయం చేశారు.మంచిర్యాల జిల్లా, రామకృష్ణాపూర్ పట్టణం, సింగరేణి ఏరియా హాస్పిటల్ దగ్గర నివాసం ఉంటున్న,వృద్ధులు అటుకాపురం రాజం, భార్య రాజేశ్వరి, ప్రమాదంలో చేతి కందిన 25 సంవత్సరాల కొడుకు మృతిచెందగా.. తండ్రి రాజం కి ఒక చేయి లేదు, తల్లి రాజేశ్వరి కి కాలం కాటేసినందువలన పక్షవాతం రాగా, దీనమైన పరిస్థితిలో బ్రతుకు తున్న రాజం, రాజేశ్వరి. విషయాన్ని తెలుసుకున్న మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి, హెూంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్, మీడియా పత్రికల ద్వారా.. ప్రజలకు,స్వచ్ఛంద సంస్థలకు వారు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యను తెలియజేసి. తాను కొంత ద్రవ్యాన్ని సేకరించి, కొందరు దాతల సహకారంతో.. మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సహకారంతో, అక్షరాల 8,005 రూ. 75 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు,రెండు దుప్పట్లు, పండ్లు, ఆ వృద్ధ దంపతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. పాల్గొన్నటువంటి వారు పెండ్యాల గౌతమ్ చారి, వంశీ,ఎం.డి సద్దాం ఎవరైనా దాతలు ఉంటే వీరిని ఆదుకోవాలని వృద్ధ దంపతులు తమకు సహాయక సహకారాలు అందించాలని వేడుకుంటున్నారు.ఫోన్ పే నెంబర్. 93939 41940.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 15.:** బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్మందమర్రి మున్సిపల్ పరిధిలోని, మందమర్రి మార్కెట్ ప్రాంతంలో రోడ్లు కాలువలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని, మందమర్రి మున్సిపల్ కమిషనర్తుంగ పిండి రాజలింగుకి, బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందం వినతి పత్రం సమర్పించి ంది.అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... మందమర్రి మార్కెట్ ప్రాంతంలో బడ వ్యాపారస్తులు రోడ్లు కాలువలను ఖాళీ స్థలాలను ఆక్రమిస్తూ.. బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, మున్సిపల్ చట్టాలంటే వీరికి లెక్క లేదని ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కోరమన్నారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ మార్కెట్ ప్రాంత అభివృద్ధికై, పలు సూచనలు చేశారు.రామకృష్ణ మెడికల్ షాప్ నుండి, అజయ్ క్లాస్ స్టోర్ క్రింది వరకు గల పాత కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి, కాలువను పునర్నిర్మాణం చెయ్యాలి.అన్ని షాపుల ముందు గల కాలువను ఆక్రమించడం వల్ల వర్షపు నీరు పోకుండా.. ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించాలి.స్టేట్ బ్యాంక్ ముందు గల కాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని నిర్మించాలి.కూరగాయల మార్కెట్ ప్రాంతంలో.. రోడ్లను ఆక్రమించి ముందుకు జరిపి నిర్మాణాలు చేసినందు వల్ల రద్దీ ఏర్పడి వినియోగదారులకు ఇబ్బంది కలుగుతున్నందున, రోడ్డును వెడల్పు చేసి రద్దీని నివారించగలరు. గంప శంకరయ్య జి మార్ట్ వారు, రాజయోగి షాపింగ్ మాల్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం విశాలమైన రోడ్లు ఉండేవి. వాటిని ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేసినారు. వాటిని వెంటనే తొలగించగలరు.ఈ కార్యక్రమంలో.. పాల్గొన్న బి ఎస్ పి నాయకులు గాజుల శంకర్,ఎండి మతిన్ ఖాన్, బొర్లకుంట రాయలింగు తదితరులు.పాల్గొన్నారు.

# వేసవి విడిదికి “దేవి స్రవంతి.. లక్ష్మీ నరసయ్య దంపతులు..

## ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ ప్రత్యేక కానుక.



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ప్రముఖ సంఘసంస్కర్త... వ్యాపార ముఖ్య సలహాదారులు... హెల్త్ వెల్నెస్ కోచ్ ... జెసిఐ ఇండియా జోన్ ట్రైనర్... సామాజిక విశ్లేషకులు... నిపుణులు.. పలు స్వచ్ఛంద సంఘాల అవార్డు కమిటీల చైర్మన్ ..మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు..పాలకుర్తి మండలం కన్నాల గ్రామం మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి– లక్ష్మినరసయ్య దంపతుల కు ప్రత్యేక కానుక అందింది. రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ కంపెనీ వారు ప్రతి ఏటా వ్యాపార రంగం తో పాటు సమాజ సేవ, ఇత్యాది రంగాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న వారిని పర్యాటక సందర్శనకు ఎంపిక చేస్తారు. దీనిలో భాగంగా గోదావరిఖనికి చెందిన మాజీ పోలీస్, సమాజ సేవకులు, వ్యాపార రంగంలో ఎదగడానికి శిక్షణ ఇస్తున్న నిపుణులు దేవీ లక్ష్మీ నరసయ్య – స్రవంతి దంపతులను ఎంపిక చేశారు. ఈ వేసవి విడిదికి ఆ దంపతులు ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు లోయను సందర్శించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తమకు ఇంత గుర్తింపు ఇచ్చినందుకు ఫిబ్రవరి 20వ తేదీ తన పెళ్లి రోజు కావడం కూడా విశేషం.. దేవి లక్ష్మీ నరసయ్య తన పెళ్లిరోజు కానుకగా భావిస్తూ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తు పదార్థాలపై గట్టి నిఘా





**గంజాయితో పాటు గుడుంబా నివారణకు చర్యలు.**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.**

**అదనపు కలెక్టర్ డి.వేణు.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఫిబ్రవరి -15** :జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి, తీసుకోవలసిన చర్యల గురించి, విస్తృత ప్రచారం వంటి అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.

అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించేలా చర్యలు చేపట్టాలన్నారు .విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందజేయాలని సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన కలిగిస్తూ సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, గంజాయి సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయితో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని పేర్కొన్నారు.అనంతరం రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ యాదవ్, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై చర్యలు చేపట్టాలి





**ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాల ఏర్పాటు.**

**ఇందిరమ్మ ఇండ్లకు తీసుకొని ఉచితంగా అందించేలా చర్యలు.**

**ఇసుక రీచ్ వద్ద అవసరమైన మేర సిసి రోడ్డు నిర్మించాలి.**

**ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ లను పెంచాలి.**

**ఇసుక రీచ్ లను క్షేత్రస్థాయిలో తనిఖీ.**

**రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్.**

**అగ్నిధారన్యూస్,ముత్తారం, ఫిబ్రవరి 15**:జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ అన్నారు.శనివారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వాగతించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, జిల్లెలపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను టి.జి.ఎం.డి.సి వైస్ చైర్మన్ బి.ఆర్.వి సుశీల్ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ. అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ సెంటర్ లను పెంచాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసి, పిల్లలతో ముచ్చటించి వారికి పాఠ్యాంశాలన బోధించారు.

ఈ తనిఖీలలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం అందరిలో ఉండాలి

**ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయాలి**

**పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా**

**పత్తికొండ** : అందరి భాగస్వామ్యంతో మన పత్తికొండ మండలం దూదెకొండ గ్రామం శుభ్రమైన గ్రామంగా తయారు చేసుకుందాం అని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా పేర్కొన్నారు..శనివారం పత్తికొండ మండల కేంద్రంలో దూదేకుల గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముజ్జు రెహ్మాన్, ఎంపీటీసీ రంగన్న, పాల్గొన్నారు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు.అనంతరం స్కూల్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి నెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేయబడుతున్నామని చెత్తను బయట



పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత



**అగ్నిధారన్యూస్ ( చెన్నూరు )** : చెన్నూరు మండల కేంద్రంలోని చంట్లపల్లి, అక్కపల్లి గ్రామాల మధ్య సివిల్ సప్లై అధికారులు నిఘాపెంచడంతో పలు వాహనాల్లో తరలిస్తున్నరేషన్ బియ్యం పట్టుబడ్డాయి. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం మంచిర్యాల సివిల్ సప్లై అధికారి ఏ పోచయ్య ఆదేశాల మేరకు పలుచోట్ల దాడులు నిర్వహించడంతో రేషన్ బియ్యం పట్టుబడ్డాయని తెలుస్తోంది. పట్టుబడ్డ వారిలో.. ఏ వన్ సహెూవ, ఎటూ మోహన్, ఎత్రీ, చెన్నూరు కు చెందిన గాద మల్లేష్, ఏ ఫోర్ ఇమ్రాన్, ఏఫై వినోద్ తారాచంద్, ఏ సిక్స్ పెద్దపల్లికి చెందిన మేకల రవి,ఏ 7 వీరేన్ తదితరులపై కేసు నమోదు చేశారు. 621 క్వింటాళ్ల 81 కిలోల బియ్యం పట్టుబడ్డాయని, వీటి విలువ 11,19,240 రూపాయలు ఉంటుందని, ఈ బియ్యాన్ని ఇక్కడ తక్కువ ధరకు కొని మహారాష్ట్రలోని సిర్వంచలో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీటిని ఎం ఎల్ ఎస్ పాయింట్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే ఉపేక్షించేది లేదని రానున్న రోజుల్లో మరిన్ని దాడులు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## వనస్థలిపురంలో ఓ స్థలం వివాదంలో కిరాయి గుండాల హల్చల్

**రంగారెడ్డి** : రాచకొండ వనస్థలిపురంలో ఒక జాగా విషయంలో కొందరు దుండగులు హల్ చల్ చేసారు. 1169 గజాల స్థలం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేసారు. అడ్డువచ్చిన వారిపై దాడికి పాల్పడ్డారు. బాధితులు 100డైల్ చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకన్నారు. దాంతో దుండగులు అక్కడినుండి పారిపోయాను. ఘటన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సాహెబ్ నగర్ సర్వే నెంబర్ 1పి, 2 పి, 3పి లో 1169 గజాల స్థలంలో గాయత్రి డవలపర్స్ కు స్థలం ఓనర్స్ కు మధ్య గత కొద్ది కాలంగా వివాదం నడుస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోడీ,రాహుల్ కులాలు తెలియాలంటే దేశవ్యాప్త కులగణన జరపాలి...

**అగ్రనేతల కులాలపై రాష్ట్రంలో జరుగుతున్న చర్చలపై జాజుల శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్**

**హైదరాబాద్** : బీసీల పేరుతో రాజకీయాలు చేయొద్దని మోడీ కులం బయటపడాలన్న రాహుల్ గాంధీ కులం బయటపడలన్న దేశవ్యాప్తంగా బి సి కుల గణన చేయాలని అనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎల్బీ నగర్ లో బొమ్మగోని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్రంలో మోడీ కులం ఏంటీ రాహుల్ కులం చెప్పండి అంటూ ఆ పార్టీల నాయకుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ నడుస్తుంది అని వీరి కులాలు తెలియాలి అంటే దేశవ్యాప్త కులగణన చేపడితే తెలుస్తుంది. అన్నారు నిజంగానే బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే దేశవ్యాప్త కులగణగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.బీసీ కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజసింగ్ బీసీ వాదం కంటే ఎక్కువ హిందు వాదంపైన పనిచేస్తాడు. ఆయన బీసీ బిడ్డ అయినందుకు ఆ పార్టీ ఆయనను నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉన్నత పదవులు రాజాసింగ్ లాంటి ఓ బిసి బిడ్డను ఎందుకు ఇవ్వరు అన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాలు జరూపుతూనే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడు ధర్మభిక్షం అన్నారు.

## ముగ్గురు దొంగల అరెస్టు..బంగారం స్వాధీనం

**హైదరాబాద్:** లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 15వ తేదీ జరిగిన దొంగతనం కేసును లంగర్ హౌస్ పోలీసులు ఛేదించారు. సుమారు 9:30 తులాల బంగారాన్ని దొంగలించినట్లు ఫిర్యాదుదారుడు లంగర్ హౌస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అందులో భాగంగా నాలుగు గ్రూపులు వాడిన పోలీసులు విచారణ చేపట్టి సుమారు 100 కెమెరాలను పరిశీలించి ముగ్గురు నిందితులను ఈరోజు అదుపులోకి తీసుకొని న్యాయనిమితం కోర్టుకు తరలించారు. ఈ ముగ్గురు నేరస్తుల పై పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వీరి వద్ద నుండి 12 తులాల బంగారంతో పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దొంగలించిన బంగారాన్ని అమ్ముకొని జల్సాలకు అలవాటు పడ్డారని సౌత్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్ తెలిపారు.

## విద్యాబోధన వ్యవస్థను బలోపేతం చేసేందుకే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు..

**చాగలమర్రి** : పాఠశాలల్లో విద్యాబోధన వ్యవస్థను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం క్లస్టర్ కాంప్లెక్స్ వ్యవస్థను రూపొందించడం జరిగిందని చాగలమర్రి మండల విద్యాశాఖ అధికారి 2 న్యామతుల్ల పేర్కొన్నారు. చాగలమర్రి మండలం పెద్ద భోదనం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిలో విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంఈఓ నేమతుల్ల సూచించారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . బడి ఈడు పిల్లలు ప్రభుత్వ బడులలో చక్కగా చదువుకొని అభివృద్ధి సాధించేందుకు దోహదం చేయాలని పేర్కొన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో హాజరైన ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ కాత్యాయని, సి.ఆర్పీ వెంకటనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆశా తో పాటు మండలంలోని పెద్ద భోధనం, చింతలచెరువు, చాగలమర్రి జడ్పీ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి:

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల** : జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్,



## ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్'

"ప్రస్తుతం థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యువత బాగా చూస్తున్నారు. ఆ నేపథ్యంలో రూపొందిన 'డార్క్ నైట్' చిత్రం టీజర్ బాగుంది" అని డైరెక్టర్ వీవీ వినాయక్ పేర్కొన్నారు. హీరోయిన్ పూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీలో విధార్థ్, త్రిగుణ్ (అదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా ఇతర పాత్రలు పోషించారు. పటోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని వీవీ వినాయక్ విడుదల చేసి, మాట్లాడుతూ%-%"మా ప్రాంతం నుంచి వచ్చిన సురేష్ రెడ్డిగారు 'డార్క్ నైట్' చిత్రంతో నిర్మాతగా పరిచయమవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి, తెలుగు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. "ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య ఆద్యంతం ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ఈ సినిమాని మలిచాడు. మార్చిలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు సురేష్ రెడ్డి కొవ్వూరి. ఈ చిత్రానికి సంగీతం: మిస్కిన్, కెమేరా: కార్తీక్ ముత్తుకుమార్.



## అందం వెన్నెల ఈ కోమలి..

రుక్సార్ ధిల్లాన్ ప్రధానంగా తెలుగు, హిందీ, కన్నడ చిత్రాలలో కథానాయకిగా నటిస్తుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను ఫిదా చేస్తుంది. తెలుగు ఎక్కువ సినిమాల్లో కనిపించింది. వీటిలో కొన్ని విజయాన్ని అందుకున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 12 అక్టోబర్ 1993న లండన్‌లో పంజాబీ సంతతికి చెందిన కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రుక్సార్ ధిల్లాన్. యూకేలో పుట్టినప్పటికీ గోవాలో పెరిగింది. ఈ ముద్దుగుమ్మ కుటుంబం ఇప్పుడు కర్ణాటకలోని బెంగళూరులో స్థిరపడింది.ఇండియాలోనే ఓ ప్రముఖ కళాశాల నుంచి ఫ్యాషన్ డిజైన్‌లో డిగ్రీ పట్ట పొందింది అందాల తార రుక్సార్ ధిల్లాన్. 2016లో రన్ ఆంటోనీతో సినీరంగ ప్రవేశం చేసింది. 2017లో ఆకతాయి అనే సినిమాతో తెలుగు చలనచిత్రం అరంగేట్రం చేసింది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని కృష్ణార్జున యుద్ధంలో హీరోయిన్?గా తన నటనతో పాటు తన అందంతోనూ ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత అల్లు శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ అనే సినిమాలో చేసింది.

## సొంతూరినే మర్చిపోతావా..
## రష్మికపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్!



నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరిని మర్చిపోయావంటూ ఆమెపై మండిపడుతున్నారు. దీనికి కారణం 'ఛావా' ప్రమోషన్స్ ఈవెంట్‌లో రష్మిక చేసేన వ్యాఖ్యలే. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన హిందీ చిత్రం 'ఛావా'. ఈ మూవీ ఈ నెల 14న విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. రిలీజ్‌కి ముందు ముంబైలో జరిగిన ఓ ఈవెంట్‌లో రష్మిక పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పింది. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో చర్చకు దారీ తీశాయి. పుట్టిన ప్రాంతం(కర్ణాటక) పేరు చెప్పడానికి రష్మికకు వచ్చిన సమస్య ఏంటంటూ కన్నడ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకలోని కొడగు జిలా విరాజ్ పేట రష్మిక జన్మస్థలం. కిరిక్ పార్టీ అనే కన్నడ సినిమాతో ఆమె చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టింది. గీత గోవిందం సినిమాలో సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ లిస్ట్‌లోకి చేరిపోయింది. పుష్ప చిత్రంతో నేషనల్ క్రష్‌గా మారింది. అయితే ఛావా ప్రమోషనల్ ఈవెంట్‌లో తన సొంతూరు హైదరాబాద్ అన్నట్లుగా మాట్లాడడంతో కన్నడ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని తెలియజేస్తూ రష్మికను ట్రోల్ చేస్తున్నారు. వరుస హిట్లు వచ్చే సరికి సొంతూరును మర్చిపోవడం సరైన పద్ధతి కాదంటూ ట్వీట్స్ చేస్తున్నారు. కాగా, గతంలోనూ రష్మికపై ఇలాంటి ట్రోలింగే జరిగింది. పుష్ప రిలీజ్ సమయంలో తన తొలి సినిమా కిరిక్ పార్టీ నిర్మాణ సంస్థ పేరును చెప్పకుండా...'పేపర్లో వచ్చిన తన ఫొటో చూసి ఓ నిర్మాణసంస్థ తనకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చింది' అని రష్మిక చెప్పడంతో నెటిజన్స్ ఫుల్ ఫైర్ అయ్యారు. అవకాశం ఇచ్చిన నిర్మాణ సంస్థ పేరు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక నటించిన సినిమాలను బ్యాన్ చేయాలంటూ అప్పట్లో ట్వీట్స్ చేశారు. మళ్లీ చాలా రోజుల తర్వాత రష్మిక ట్రోలింగ్‌కి గురైంది. దీనికి ఈ నేషనల్ క్రష్ ఎలా స్పందిస్తుందో చూడాలి.




## కొల్లగొట్టినాదిరో..
## వచ్చేది ఎప్పుడంటే...

పవన్ కల్యాణ్ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధిఅగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే మొదటి పాట విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో పాటను విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. "కొల్లగొట్టినాదిరో.." అంటూ సాగే లవ్ సాంగ్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు ప్రేమికుల రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ - నిధీ రొమాంటిక్ లుక్‌లో చూడముచ్చటగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## పుష్ప ఓ కథ కాదు..
## విజయానికి కారణం ఇదే: నాగార్జున

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప, పుష్ప 2 చిత్రాలు సృష్టించిన రికార్డుల గురించి అందరికి తెలిసిందే. పుష్ప మూవీ రిలీజ్ అయినప్పుడు టాలీవుడ్‌లో నెగెటివ్ టాకే వినిపించింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం తొలి రోజు నుంచే హిట్ టాక్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత పుష్ప 2 కూడా మన దగ్గర కంటే బాలీవుడ్‌లోనే ఎక్కువ వసూళ్లను రాబట్టించింది. ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 చిత్రాన్ని ఆదరించారు. విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయేలా 1800 కోట్లకు పైగా కలెక్షన్స్‌ని రాబట్టింది. పుష్ప సీక్వెల్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనక గల కారణాలను సీనియర్ హీరో నాగార్జున వెల్లడించాడు. పుష్ప చిత్రం ఇంత సూపర్ హిట్‌గా నిలవడానికి కారణం కథ కాదని.. పుష్పరాజ్ పాత్రకు దక్కిన ఆదరణనే అని ఆయన అభిప్రాయపడ్డారు. 'పుష్ప రిలీజ్ తర్వాత పుష్పరాజ్ పాత్ర ఒక సూపర్ హీరో పాత్రగా మారాడు. సోషల్ మీడియాలో ఆ పాత్రకు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. మీమ్స్, స్పూఫ్‌లోనూ పుష్పరాజ్ ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారాడు. అందుకే పుష్ప 2 చిత్రం భారీ విజయం సాధించింది.





Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com